13

# సిలువతో సంబంధం ఉన్న ఆరు అద్భుత కార్యములు

## మత్తయి 27:45-54; మార్కు 15:33-39; లూకా 23:44-47

*"అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రిందివరకు రెండుగా చినిగెను; భూమి వణకెను; బండలు బద్దలాయెను; సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేకమంది పరిశుద్ధుల శరీరములు లేచెను" (మత్తయి 27:51, 52).*

యేసును తిరస్కరించుటను గూర్చి యూదులను దేవుడు మరల మరలా హెచ్చరిస్తునే ఉన్నాడు. వారు విశ్వాసులు కానందులకు ఏమాత్రము క్షమాపణలేదు. యేసు దైవమని యూదుల నాయకులకు తెలుసు; కాని వారిలోని ద్వేషం మరియు గ్రుడ్డితనమును బట్టి ఆయనను చంపుటకు ఎన్నుకొన్నారు. అలా పిలాతుకు కూడ ఆయన ఎవరో తెలుసు మరియు "ఏ దోషంలేదని" (యోహాను 18:38) హెచ్చరించాడు.

సిలువ వేయుటకు ముందు ఏమి జరిగినదో ఆలోచించుము. తోటలో ఆయనను బంధించునప్పుడు, "నేనే ఆయనను," అని యేసు చెప్పినప్పుడు వారు వెనుకకు తగ్గి నేలమీద పడిరి (యోహాను 18:6). ఇది ఈ మలినమైన వ్యవహారమంతటిని ఆపివేసింది!

అక్కడ ఒక సేవకుని చెవిని స్వస్థపరచుట ఉంది! పేతురు కత్తి తీసి మల్కు యొక్క చెవిని నరికి వేశాడు, కాని యేసు దానిని స్వస్థపరచాడు. యేసు సిలువకు వెళ్ళుటకు ముందు యూదుల కొరకు చేసిన చివరి అద్భుతం. యేసు దేనినైనను నిర్వహించగలడు!

ఎప్పుడు సంభవింపని అద్భుత కార్యమును మనము మరచిపోకూడదు. "మనకు సహాయపడుటకు దేవదూతల సేనలను నేను అడుగగలను, కాని అడగను" అని యేసు పేతురుతో చెప్పాడు, చదవండి మరియు మరలా చదవండి మత్తయి 26:50-56; మార్కు 14:46-50; లూకా 22:47-53; మరియు యోహాను 18:3-12. మన పాపముకొరకు ప్రాయశ్చిత్తార్థ బలిగా దేవునికి సమర్పించుకొనుటకు యేసు ఈ సందర్భమును ఉపయోగించుకొన్నాడు.

విశ్వసించుటకు ఇష్టపడనివారికి, ఒక సమయము తర్వాత, నమ్ముటకు వీలు కలుగదు. సిలువకు సంబంధించిన అద్భుతకార్యములు జరిగినప్పుడు వాటివలన

ఎందుకు ప్రపంచం ఒప్పింపబడలేదు?

## 1. చీకటి

"ఆరవ గంట వచ్చినప్పుడు, దేశమంతటిమీద తొమ్మిదవ గంటవరకు చీకటి కమ్మెను" (మార్కు 15:33; చూడు మత్తయి 27:45; లూకా 23:44). సిలువపైన యేసు ఆరు గంటలపాటు ఉన్నాడు. మొదట మూడుగంటలు జనసమూహమునకు సంబంధించినది; చివరి మూడు గంటలు దేవునికి సంబంధించినది! నరకము యొక్క ముఖ చిత్రం చీకటి (2 పేతురు 2:4; యూదా 6, 13) మరియు మరణించుచున్న ఆయన దేవుని కుమారుడు అనే దానికి అది ఒక జ్ఞాపకం.

ఈ చీకటి సూర్యగ్రహణంవలన కలిగినది కాదు. సూర్యగ్రహణం కొద్ది నిమిషములు మాత్రమే ఉండును మరియు నిండు పౌర్ణమినందు ఇది జరుగదు. నిండు పౌర్ణమి కాలమున పస్కా పండుగ వచ్చెను. భయం కలిగించే చీకటిలో చనిపోవుచున్న ముగ్గురు మనుష్యులు మూలుగులు మరియు ఏమి జరుగపోతున్నదని వెతుకులాడుచున్న వారి అరుపులను తప్ప, నిశ్శబ్దమును ఏర్పర్చినది. కల్వరి యొక్క అవమానము సూర్యుని ఎర్రగా మెత్తపరచినది. అక్కడ ఉన్నవారంతా చీకటిని మాత్రమే చూడగలగినారు.

## 2. తెర

మధ్యాహ్నం 3 గంటలప్పుడు, పెద్ద శబ్దముతో యేసు బిగ్గరగా అరచాడు. యాజకులు దేవాలయమునందు తమ బాధ్యతలను నెరవేర్చుతున్నారు. వారియొక్క మెరుస్తున్న కళ్ళముందు, అతి పరిశుద్ధ స్థలమునుండి పరిశుద్ధ స్థలమును వేరుపరచు తెర పైనుండి క్రిందికి చినిగెను (మత్తయి 27:51ఎ; మార్కు 15:38; లూకా 23:45బి). భౌతికమైన తన దేవాలయమునుండి దేవుడు తనను తానే తొలగించుకొనుచున్నాడు. ఈ గడియలోనే, మోషే ధర్మశాస్త్రము తొలగించబడినది; లేవీయుల యాజకత్వము ముగించబడినది. తరువాత అనేక మంది యాజకులు సువార్తకు లోబడ్డారనుటలో ఆశ్చర్యము లేదు (అపొస్తలుల కార్యములు 6:7).

## 3. భూకంపం

తెర చినుగునప్పుడు, ఆ సమయములలోనే, "భూమి వణకెను మరియు రాళ్ళు చెల్లాచెదురైనవి" (మత్తయి 27:51బి). ఈ భూకంపము ఖచ్చితంగా ఏమి జరుగుతుందోననే భయం కల్గించే ఆందోళన తెచ్చింది. రోమా సైనికులు కూడా భూకంపం వలన భయపడినారు (మత్యయి 27:54). బండలు, భూమి మీద గట్టి భాగములు, అవి చెల్లాచెదురైనవి! సిలువ తప్ప అన్నియు వణకెను.

## 4. తెరవబడిన సమాధులు

ఇంతకు ముందుగా, యూదులు యేసును ఒక సూచక క్రియను అడిగియున్నారు. సిలువను కలుపుతూ దేవుడు ఆరు ఆశ్చర్య కార్యములను ఇచ్చాడు. బండలు చెదిరి

పోవుట భయంకరమైన కార్యం; సమాధులు తెరవబడుట జ్ఞానయుక్తమైన అమరిక (మత్తయి 27:52, 53). ఎలాంటి అసాధారణమైన భూకంపము! ఎన్నుకోబడిన కొన్ని సమాధులు మాత్రమే తెరవబడినవి! "మరియు చూచుటకై కూడివచ్చిన ప్రజలందరు జరిగిన కార్యములు చూచి, రొమ్ము కొట్టుకొనుచు తిరిగివెళ్ళిరి" (లూకా 23:48). ఇంకను దేవుడు బోధిస్తున్నాడు, హెచ్చరిస్తున్నాడు, మరియు యూదుల యొద్దకు సమీపిస్తున్నాడు. పెంతెకొస్తు దినమున జరిగిన సంఘటనలు కూడా (అపొస్తలుల కార్యములు 2నందు సంఘము ప్రారంభము) హఠాత్తుగా జరిగినవి కాదని రుజువు చేస్తున్నవి. పేతురు, మొదటి సువార్త ప్రసంగమును మొదలు పెట్టాడు, సాక్షమిచ్చుచు, "... ఇది మీరే యెరుగుదురు" (అపొస్తలులు కార్యములు 2:22). ఆ సందర్భమునకు ముందుగా, సిలువను గూర్చి ఆలోచించుటకు దేవుడు వారికి యాభై రోజులు ఇచ్చాడు. పెంతెకొస్తు దినమున, వారి దోషములకు పరిష్కారమును పేతురు యిచ్చాడు – క్రీస్తు.

## 5. సమాధిలోని వస్త్రములు

యేసు మరణమునుండి లేచాడని అపొస్తులులకు స్త్రీలు చెప్పిన తరువాత, పేతురు మరియు యోహాను తమకు తామే చూచుటకు సమాధి యొద్దకు పరుగెత్తారు. వారు ఖాళి సమాధిని మాత్రమే కనుగొన్నారు. యోహాను లోపలికి చూచాడు మరియు పునరుత్థానుడైన ఒక రక్షకుని రుజువులను చూచాడు: నారబట్టలు మరియు తలరుమాలు యేసు శరీరంనుండి వేరు పడివున్నవి (లూకా 24:1–12; యోహాను 20:1–9). శత్రువులకు చివరిగా కావలసినది ఒక ఖాళి సమాధి! శిష్యులు ఆయన శరీరమును తొలగించి ఉన్నయెడల వారు ఆయన శరీరమును దొంగిలించక ఉందురు. శత్రువులు దానిని దొంగిలించుటకు సమయం లేకపోయియుండవచ్చు. సమాధిలో ఉన్న వస్త్రము యోహానుకు చాలినంత రుజువైయున్నవి. నమ్మువారిలో మొదటివాడు యితనే! (చూడు యోహాను 20:8.) మనము, కూడ, ఖచ్చితముగా తర్కించి దీనిని గూర్చి ఆలోచించాలి!

## 6. పునరుత్థానులైన పరిశుద్ధులు

శుక్రవారమున సమాధులు తెరవబడినవి (మత్తయి 27:50–53). పునరుత్థానులైన పరిశుద్ధులు[1] ఆదివారము వరకు యెరూషలేములోనికి నడిచివెళ్ళలేదు. మతపరమైన శుద్ధీకరణ కార్యములు చేయునంతవరకు, యూదులు వారిని విడిచివెళ్ళిన ప్రియులను నమస్కరించలేదు. ఎలాంటి స్మారక సంబంధిత అద్భుత కార్యం! నీవు అక్కడుండి ఉన్నటైతే నీవు ఏమి చేసియుందువు?

ఈ ఆరు అద్భుత కార్యములు సిలువను కలుపుచు సిలువ మీద వేయబడిన అతడు దేవుని ప్రియ కుమారుడని రుజువు పరచుచున్నవి. వివాదం లేని రుజువులను యిస్తున్నవి. క్రొత్త నిబంధన మూల రచనలను నమ్మువారెవరైనా, ఈ వింత కలిగించే ఆశ్చర్య కార్యములచే ఒప్పింపబడాలి.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]"పరిశుద్ధులు" అనగా పరిశుద్ధ జీవితము జీవించుటకు ప్రత్యేకపరచబడినవారు (చూడు 1 కొరింథీయులకు 1:2). క్రొత్త నిబంధనలో, క్రైస్తవులందరు "పరిశుద్ధులు"గా పిలువబడ్డారు.